'వేట మొదలైంది' మూవీ షూట్ ప్రారంభం.

విశాలాంధ్ర-పీలేరు:- తమ వేట మొదలైంది ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రం షూటింగ్ సందర్భాన్ని పురస్కరించుకొని.మా నవతరం సినీ ప్రొడక్షన్స్ నూతన కార్యాలయాన్ని అబ్బన్న కాలనీలోని , చిన్నారి ఆసుపత్రి వద్ద ప్రారం భించామనిఆదివారం దర్శకులు రవి కిరణ్ వెల్లడించారు. కొత్తగాప్రారం భించిన కార్యాలయంలోవిలేకరులతో డైరెక్టర్ రవి మాట్లాడుతూగతంలో తను తీసిన లిలవ్ టు లవ్లి ప్రొడక్షన్ నెంబర్ వన్ చిత్రం రాష్ట్రంలో 75 సెంటర్లలో విడుదలైందని తెలియజేశారు. వేట మొదలైంది చిత్రం రెండు కోట్ల బడ్జెట్ తో ప్లాన్ చేశామన్నారు. ప్రముఖ సినీ నటులు ఇందులో ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారన్నారు. ఈ చిత్రంలో ప్రధాన పాత్రధారులు హీరో గా పొన్నా మునీంద్రా , అర్చన రాయల్ శెట్టి హీరో హిన్,మెయిన్ విలన్ పాత్రలో చల్లా రాం బాబు నాయుడు, తదితరులు నటిస్తున్నట్లు తెలియజేశారు. తిరుపతిలో పుట్టి పెరిగిన తనది,కలికిరిలోని మంచూరు స్వగ్రామం అని,హీరో మునీంద్రాది పీలేరు అని డైరెక్టర్ వివరించారు, తిరుపతిలోని కళాకారులకు అవకాశాలు ఇవ్వాలనే నిశ్చయంతో తిరుపతి పరిసర ప్రాంతాలలోఈ చిత్ర సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో కెమెరామెన్ క్రిస్టఫర్ మూవీ సెట్, టీమ్ తదితరులతో పాటు సినీ పరిశ్రమ పై మక్కువ ఉన్నవారు పాల్గొన్నారని అన్నారు.హీరో, విలన్ ,డైరెక్టర్ సొంత వూరు పీలేరు కావడం గమనార్హం అని అన్నారు.

గురుకుల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల లో ఆదివారం కడప రోడ్డులోని షోషల్ వెల్ఫేర్ స్కూల్, హాస్టల్ నందు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ వ్యక్తిత్వ వికాసంపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో హెల్పింగ్ హాండ్స్ విద్యార్థులు స్కూల్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,కెరీర్ గైడెన్స్, మెమరీ టెక్నిక్స్ వంటి వాటి మీద సందేశాలు ఇచ్చారు. విద్య ఎలా చదువుకోవాలి, సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశం మీద ఆసక్తికరమైనటువంటి ఆటలు నిర్వహించారు, గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేసారు. ఈ సదస్సుకు హాజరైన విద్యార్థులలో ఎంతో ఉత్సాహం కనిపించింది. విద్యాదశలో ఇటువంటి కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ చేస్తూ ముందుకి వెళ్ళాలని వారు ప్రోత్సహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వసుంధర, వైస్ ప్రిన్సిపల్ సూర్యనారాయణరెడ్డి హెల్పింగ్ హాండ్స్ సభ్యులను, ఇన్చార్జ్ డాక్టర్ యమ్. సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతి కళామతల్లికి తీరనిలోటు: డాక్టర్ కుంచం

విశాలాంధ్ర- పులివెందుల: విప్లవ కవి, ప్రజాగాయ కుడు గద్దర్ మృతి తెలుగు కళామతల్లికి తీరని లోటు అని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సమాజంలో విప్లవాత్మకమై పాటలను అందించి వారిని చైతన్య వంతులను చేయడంలో గద్దరుకు ఎవరూ సాటిరా రన్నారు. సమాజ శ్రేయస్సు గురించి బడుగు బలహీన అన్ని వర్గాల ప్రజల కోసం ఆయన ఆలపించిన విప్లవపాటలు ప్రజలు ఎన్నటికీ మరువలేరన్నారు. పేద ప్రజానీకం కోసం దశాబ్దాల తరబడి ఆయన ఆలపించిన గేయాలు ఆ చంద్రతారార్కం నిలిచిపోతాయని కొనియాడా రు. తెలంగాణ ఏర్పాటు వాదం తెరపైకి వచ్చినప్పుడు ఉద్యమస్ఫూర్తితో ఆయన పాడిన పాటలు ఆ రాష్ట్ర ప్రజలను ఎంతో చైతన్యపరచాయని తెలిపారు. గత ఏడాది ప్రత్యేక రాష్ట్రం కోసం కర్నూలులో తాను ఏర్పాటు చేసిన రాయలసీమ పొలికేక సభకు గద్దరు హాజరుకావడాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటా నన్నారు. గద్దర్ భౌతికంగా మనమధ్య లేకపోయినా గజ్జెకట్టి ఆడిన పాటలు కలకాలం గుర్తుండిపోతాయని కుంచం వెల్లడించారు. గద్దర్ మృతికి నివాళులు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.

గద్దర్ మృతిపై మిత్తికాయల రమణ దిగ్భ్రాంతి

విశాలాంధ్ర-బద్వేల్ : ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల బద్వేల్ టీడీపీ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ 33వ వార్డు కౌన్సిలర్ మిత్తికాయల సునీత యాదవ్‌తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆదివారం విశాలాంధ్ర విలేకరితో వారు మాట్లాడుతూ ప్రజాగాయకుడు గద్దర్ కవిగా, కళాకారుడుగా, ఉద్యమకారుడుగా, రాజకీయ నాయకుడిగా రాణించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ఆయన మృతి తెలుగు ప్రజానీకానికి తీరని లోటన్నారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గద్దర్ ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు మిత్తికాయల రమణ, సునీత యాదవ్‌లు పేర్కొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు సమష్టి కృషి

విశాలాంధ్ర-వీరబల్లి : మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు అందరు సమిష్టిగా కృషి చేయాలని విఆర్డీఎస్ సురేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కస్తూరిభా గురుకుల విద్యాలయంలో విఆర్డీఎస్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యూమన్ చైన్ లింక్ ద్వార మానవుల అక్రమ రవాణ, బానిసత్వం గురించి తెలియజేసారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం పట్ల హెల్ప్ లైన్ 1098కి సమాచారం ఇవ్వాలన్నారు. అక్రమ రవాణా ద్వార తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన జరిగి అమాయకుల జీవితాలు బలి అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కల్యాణి, స్వాతి, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను వేధించడం తగదు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 117 జీవో ప్రకారము ఇటీవల బదిలీలు, ప్రమోషన్లపై వెళ్లిన ఉపాధ్యాయులకు గత రెండు నెలలుగా జీతాలు అందటం లేదని ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర అధికారులను ప్రశ్నించడం వల్ల ఉపాధ్యాయుల పైన లేనిపోని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని పిఆర్టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్, జిల్లా అధ్యక్షులు కొండూరు శ్రీనివాస రాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక డైట్ ఉన్నత పాఠశాల నందు పిఆర్టియు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. శ్రీనివాస రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ సకాలంలో పాఠశాలకు హాజరవుతున్నారని పాఠశాలలో నెట్వర్క్ సరిగ్గా లేకపోవడం వల్ల సర్వర్లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల ముఖ ఆధారిత హాజరు సరియైన టైంలో కొంతమందిది పడటం లేదని, ఐదు పది నిమిషాలు ఆలస్యంగా పడుతున్నాయని విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రెడ్డన్న , ఓబుల్ రెడ్డి, కులశేఖర్ రెడ్డి ,రవీంద్ర రాజు, నాగరాజ నాయక్ ,ఆసిఫ్ పాల్గొన్నారు.

రెవెన్యూలో లీలలు

పైసలిస్తే పొరంబోకు స్థలాలు ఆన్లైన్!
వసూళ్లకు తెరలేపిన ఆ ముగ్గురు!- ఒక్కో పనికి ఒక్కో రేటు!
అంతా బాస్ కనుసన్నల్లోనే..?

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో పైసలిస్తే పోరంబోకు స్థలాలు, పంట కాలువలను ఆన్లైన్ చేస్తున్నారన్న ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి. అంతేగాక విద్యార్థుల ధ్రువీకరణ పత్రం నుండి రైతుల వ్యవసాయ భూముల వరకు ఒక్కో పనిని బట్టి ఒక్కొరేటు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకు మండల రెవెన్యూ కార్యాలయంలో కీలకంగా వ్యవహరిస్తున్న ముగ్గురు వీఆర్వోలకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. దీంతో ఆ ముగ్గురు మండల వ్యాప్తంగా వసూళ్లకు తెరలేపారు. ఏ పని కావాలన్నా ముందుగా ఆ ముగ్గురిని సంప్రదించనిదె ఏ పనులు కావడం లేదు. తమ పనులు కావడం లేదంటూ రెవెన్యూ బాస్ కు ఫిర్యాదు చేసినప్పటికీ అతను తిరిగి ఆ ముగ్గురిలో ఏదో ఒక అధికారిని సంప్రదించాల్సిందిగా ఉచిత సలహాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఆ ముగ్గురి వద్ద మ్యా.. మ్యా..లు అయిపోయిన వెంటనే ఫైల్ బాస్ టేబుల్ పైకి వెళుతుంది. అప్పుడే బాస్ సంతకాలు చేయడం జరుగుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ ముగ్గురిలో ఓ అధికారి రెవెన్యూ పరంగానే కాక చౌక బియ్యం అక్రమ రవాణాలొ కూడా భాగస్వామ్యం ఉన్నట్లు ఆ కార్యాలయంలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ ముగ్గురిని కార్యాలయ సిబ్బంది ఎ1,ఎ2,ఎ3 గా నామకరణం చేసినట్టు తెలుస్తోంది. ఈ ముగ్గురు రైతులు ముటేషన్ చేసుకున్న సవరణలు తదితర పనులు తప్పులతడకగా ఆన్లైన్ చేస్తూ, ఒకసారి జరగాల్సిన పనికి రెండు లేక మూడు సార్లు దరఖాస్తు చేయించి, ఒక్కో రైతు నుండి రెండు మూడు దఫాలుగా రొక్కం వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెన్నూరులోని సర్వే నెంబర్ 840బి-1, 841బి-2 లో 62 సెంట్లు జాగా కాగా, నాలుగు సెంట్లు పంట కాలువ మినహాయించగా, మరో ఒకటిన్నర సెంటు ఇతరులకు విక్రయించగా ఇవేవీ పట్టించుకోకపోగా, ఎలాంటి విచారణ చేపట్టకుండా సదరు సర్వేనెంబర్ పై 66 సెంట్లుగా ఆన్లైన్ చేయడం జరిగింది. ఇందుకుగాను సదరు వ్యక్తి వద్ద వేల రూపాయల్లో వసూలు చేసినట్లు తెలుస్తోంది. అంతేగాక సదరుజాగా సుమారు సెంటు 15 లక్షలకు పైగా పలుకుతుండగా అలాంటి జాగాను కాలువలను సైతం ఓ వ్యక్తికి ఆన్లైన్ చేయడంపై విమర్శలకు తావిస్తోంది. అంతేగాక సదరు జాగాకు వీలునామా ద్వారా ఆన్లైన్ చేయడం జరిగింది, అనువంశీకం మైన జాగాను కొనుగోలు అన్నట్లుగా రికార్డులో చేర్చడం, స్పేర్ యాడ్స్ లో రిజిస్టర్ అయిన స్థలాన్ని పంట భూమిగా ఆన్లైన్ చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. జిల్లా అధికారులు స్పందించి చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న లీలలపై విచారణ చేపట్టినట్లయితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మోడీ నుండి దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్ర కార్మిక సంఘాల ఆగస్టు 9 ఛలో విజయవాడ జరిగే, కడపలో హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఏఐటీ యూసీ - సిఐటియు కడప నగర సమితి ఆధ్వర్యంలో.కడప నగరంలో పాత బస్టాండ్ సర్కిల్లో ప్రచారం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అలంబిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో విజయవాడలో నిర్వహించే మహాపడావ్, కడపలో హెడ్ పోస్టు ఆఫీసు వద్ద నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం మనోహర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డిలు పిలుపునిచ్చారు. ఆదివారం కడప నగరంలోని పాత బస్టాండ్ సర్కిల్లో ప్రచారం నిర్వహిస్తూ నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ఏం మాట్లాడాలో, ఎం చేయా లో ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందని, ఆర్ఎస్ఎస్ మతోన్మాద ఎజెండాను అమలు చేయడమే మోడీ కర్తవ్యంగా భావిస్తున్నారని, ఇక్కడ మోడీ మనసులో భారత రాజ్యాంగానికి గాని, ప్రజాస్వామ్యానికి గాని స్థానంలేదని విమర్శించారు. కార్మికులకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలన్నీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. మోడీ విధా నాలను రాష్ట్రంలో అమలు చేసే పార్టీలకు ప్రజలు, కార్మికులు, మేధావులు ఓటుద్వారా బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఆగస్టు 9 విజయవాడలో క్విట్ ఇండియా స్ఫూర్తితో జరిగే జరిగే మహా ధర్నాకు కడప నగరంలో హెడ్ పోస్టాఫీసు ఆఫీస్ దగ్గర జరిగే నిరసన కార్యక్రమాలకు వేలాదిమందిగా కార్మికులు ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి, ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు పిచ్చినేని సుబ్బారాయుడు, సిఐటియు నాయకులు లక్ష్మీదేవి, చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ కడప నగర కార్యదర్శి ఓబులేసు, విజయ్, ఉదయ్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర కార్యదర్శి తారక రామారావు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు ఎం ఆర్ నాయక్, ఏఐటీయూసీ కడప నగర నాయకులు నాయకులు నాగిరెడ్డి, సుబ్బరాయుడు, ఆర్ బాబు, బీమరాజు, ఈశ్వరయ్య, వెంకటాద్రి, చంద్ర, వికాస్, ఐజాక్, మునెయ్య, బాబు, పాల్గొన్నారు..

డిజిటల్ నమోదు ప్రక్రియ ఆలస్యం..!

లబోదిబోమంటున్న కాంట్రాక్టర్లు-వెసులుబాటు కల్పించాలని వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సచివాలయాల నిధుల ద్వారా కొనసాగుతున్న అభివృద్ధి పనులకు సంబందించిన డిజిటల్ ఎంబుక్కుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో ఆలస్యం జరుగుతున్న నేపథ్యంలో సంబందిత కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్న తీరు పురపాలికల్లో స్పష్టంగా కనిపిస్తోంది. కాంట్రాక్టు పనులకు సంబందించి ఏఈలు, డీఈలు, ఈఈలు బిల్లుల నమోదు ప్రక్రియలో ముఖ్య భూమిక పోషిస్తారు. అయితే పురపాలికల్లో వీరంతా ఒకే చోట లేకపోవడంతో ఏఎస్, టీఎస్ విధానం ఆలస్యం అవుతోందని సదరు కాంట్రాక్టర్లు గుర్తుచేస్తున్నారు. దీంతో డిజిటల్ ఎంబుక్కుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోం దని వారు వాపోతున్నారు. దీనికి తోడు సర్వర్ కూడా అడపాదడపా మొరాయించడం కూడా తమకు నష్టదాయ కమన్నారు. వీటన్నిటి ఫలితంగా సదరు బిల్లులు సకాలంలో మంజూరు కాక పోవడంతో కాంట్రాక్టర్లు ఆర్థిక సమస్యలతో అల్లాడుతుండడం కనిపిస్తోం ది. ఆయా విదానాల్లో వెసులుబాటు కల్పించడం ద్వారా ఆలస్యాన్ని నివారిం చాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా రూరల్‌పరిధిలో కొంతమేర ఇలాంటి అవరోధాలు లేవనే చెప్పవచ్చు.

కూరగాయలు రేట్లు నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం : సీపీఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పెరిగే ధరలకు హద్దే లేదు రాష్ట్ర ప్రభుత్వం నియంత్రించడంలో సిగ్గే లేదన్న విధంగా వ్యవహరించడం, చాలా బాధాకరమని, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ పాలక ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ టమోటా 180, పచ్చిమిర్చి 120, ఇతర కూరగాయలన్నీ కూడా 50 రూపాయలకు పైబడే రేట్లు ఉన్నాయని, 40 సంవత్సరాలు నుండి ఏ రోజు కూడా ఇంత రేట్లు కూరగా యలు అమ్మలేదని, కూరగాయలు అమ్మే వ్యాపారస్తులు చాలా బాధపడు తున్నారు, గతంలో 20 బాక్సులు కూరగాయల అమ్ముతుంటే ఈనాడు నాలుగు బాక్సులు కూరగాయలు అమ్మలేని పరిస్థితిలో ఉన్నాము. ఏ కూర గాయలు కొనుక్కోవాలన్నా 50 నుండి వంద రూపాయలు మధ్యలో ఉన్నాయని, ఒక చిన్నపాటి కవర్కు కూరగాయలు రావాలంటే 300 నుండి 400 రూపాయలు అవుతుందని ఈ విధంగా అయితే సామాన్య ప్రజలు ఏమి తినేటట్టు లేవు, ఏమి కొనేటట్టు లేవు నాగులో నాగన్న ఈ ధరలు మండి పాయ అన్న విధంగా కూరగాయ రేట్లు మండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎర్రగడ్డలు విపరీతమైన రేటు ఉన్నప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని సచివాలయాల ద్వారా తక్కువ రేటుకు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా టమోటా, కూరగాయలు తక్కువ రేటుకు సచివాలయం ద్వారా పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు, చెన్నయ్య, ప్రసాద్, శ్రీనివాసులు, విశ్వాసమ్మ, బాలమ్మ,, పిడుగు ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండలం సర్వోదయ నగర్ యందు సన్నాహ సమావేశం ఎం ఎస్ ఎఫ్, ఎం ఆర్ పి ఎస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కె.వి పల్లి మండల మండల ఎం ఎస్ పి కన్వీనర్ దొడ్డి వెంకట చలపతి మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగనాయకత్వంలో షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకై ఆగస్టు మూడవ వారంలో చలో హైదరాబాద్ విశ్వరూపం మహాసభలు నిర్వహిస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలకు న్యాయము, విద్య ,ఉద్యోగా అవకాశాలు వస్తాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ , వృద్ధుల వితంతు పెన్షన్, వికలాంగుల పెన్షన్ ,ఎన్నో మానవియ ఉద్యమాలు చేసిన ఘనత లిలిఅభినవ అంబేద్కర్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగలిలి కే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో మండల కో ఇన్చార్జ్ లు వంగల్ల శ్రీనివాసులు, ముల్లంగి గురయ్య మాదిగ, ముస్టూరి విశ్వనాథ మాదిగ,మల్లారపు ఆంజనేయులు మాదిగ ,దొడ్డి శ్రీరాములు మాదిగ, అమృత పూరి వీరాంజనేయులు మాదిగ, ముల్లం గి భాస్కర్ మాదిగ అమృతపూరి వెంకటరమణ (చిన్ని) బేతపూరి వెంకట రమణ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అమృత పూరి నాగేశ్వరరావు ముల్లంగి రమణయ్య అమృత పూరి రెడ్డయ్య కోనంకి నవీన్ కోనంకి ప్రకాష్ పాల్గొన్నారు.

అసైన్‌మెంట్ కమిటీలో రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో అసైన్‌మెం ట్ కమిటీలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవకాశం కల్పించాలని సీపీఐ డిమాండ్ చేసింది. ఆ మేరకు ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి భవానీ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సాగుభూమి అందజేయనున్న తరుణంలో రాజకీయ పార్టీల భాగస్వామ్యం లేకపోవడం దారుణమన్నారు. నిజమైన అర్హులకు ప్రభుత్వ భూమి దక్కాలంటే అన్ని పార్టీల ప్రతినిధులు కమిటీలో ఉండాల్సిన ఆవశ్యకతను నొక్కి వొక్కానించారు. కాగా సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుండి ప్రారంభం కానున్న బస్సు యాత్ర ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని వారు వివరించా రు. బస్సు యాత్ర ఈ నెల 31న ఎర్రగుంట్ల పట్టణానికి చేరుకుంటుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ ప్రాంత ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు రాధాకృష్ణ, షరీఫ్, నాగేంద్ర పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పట్టణ పరిధిలోని చిత్తూరు రోడ్డు విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన వెంకటరమణ (48) అనే వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథ నం మేరకు ఆదివారం ఉదయం పట్టణంలోని కృష్ణాపురం కు చెందిన వెంకటరమణ చెక్ పోస్ట్ దగ్గర వున్న శివాలయం సమీపం నుండి చిత్తూరు రోడ్డులో తన ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తుండగా సమీపంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వున్న మలుపు వద్ద అటు వైపుగా పట్టణంలోని వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని డీ కొనింధి. ఈ ప్రమాదంలో వెంకటరమణకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యంలోనే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.. మృతదేహానికి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ యస్ఐ రఫీ తెలిపారు.

షీ దివ్య యోగ విద్యాలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు:- షి దివ్య యోగ విద్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే ఎక్స్ జెడ్పీ చైర్మన్ ఎక్స్ టిటిడి పాలక మండలి సభ్యులు మాజీ ఆర్.టి.సి చైర్మన్ జీ.వీ. శ్రీనాథరెడ్డి సందర్శించారు. (వై.ఐ.సి) యోగా ఇన్స్ట్రక్టర్ కోర్సు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక షీ దివ్య యోగ విద్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే జీవీ.శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా యోగ ఆయుర్వేద విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల సేవలను అందిస్తున్నటువంటి షీ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి డాక్టర్ పి.వి.ఎస్ లక్ష్మి మరియు షీ సంస్థ న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు ను అభినందిస్తూ ఈ కోర్సులో వివిధ జిల్లాల నుంచి జాయిన్ అయ్యి యోగ విద్యను అభ్యసించి వివిధ ప్రాంతాల్లో యోగా ఇన్స్ట్రక్టర్లుగా వర్క్ చేయడానికి చక్కటి అవకాశం ఉంది అని తెలియజేశారురాయల దంపతులు మాట్లాడుతూ దయనందిన యాంత్రిక జీవనంతో సతమతమవుతున్న మానవాళికి యోగ మంచి నివారణ ఉపాయమని ఈ యోగాను ప్రతి వ్యక్తి సాధన చేస్తూ సరైన ఆరోగ్యాన్ని పొందాలని అలాగే యోగ బోధకులుగా మారడానికి యోగ ఇన్స్ట్రక్టర్ కోర్స్ ఎంతో ఉపయోగకరమని దీనిని పీలేరు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కోర్సులో ప్రవేశం పొందిన వారు మూడు నెలల లోపు చక్కటి శిక్షణ ద్వారా నిష్ణాతులై యోగ బోధకులుగా మారవచ్చునని వారు తెలియజేశారు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బెంగళూరు వ్యాసా యూనివర్సిటీ మరియు షీ దివ్య యోగ విద్యాలయం ద్వారా పొందే ఈ సర్టిఫికెట్ ద్వారా వారికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు ఈ సర్టిఫికెట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా యోగ ఇన్స్ట్రక్టర్గా ఉపాధి పొందే అవకాశం కలదు అని తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి యోగ గురువులు మరియు యోగ విద్యార్థుల సమక్షంలో సన్మానించడం జరిగినది.

ఉపాధ్యాయులను వేధించడం తగదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉపాధ్యాయుల ముఖ ఆదారిత హాజరుపై అధికారుల నిబంధనలు చాలా అసంబద్ధంగా, ఉపాధ్యాయులును మానసికంగా ఒత్తిడికి గురి చేసే విధంగా ఉన్నాయని ఏపీ ఎస్టిఎఫ్ జిల్లా కార్యాలయంలో గౌరవాధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఏ రామచంద్ర తెలిపారు. జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉదయం 8:45 నిమిషములకు పాఠశాల వెళ్లి హాజరు ఆన్లైన్లో వేసినప్పటికీ కొన్ని సందర్భాలలో సాంకేతిక లోపంతో ఉదయం 9 గంటల తర్వాత ముఖ ఆధారిత హాజరు నమోదు అవుతుంది. 9:00 దాటిన తర్వాత ఒక్క నిమిషము ఆలస్యమైనా వారిని సెలవులో ఉన్నట్లు ప్రకటిస్తామని అధికారులు పేర్కొనడం శోచనీయం. సాంకేతిక లోపం వలన జరిగే తప్పిద నానికి ఉపాధ్యాయులను బాధ్యులు చేయడము వారిని మానసిక వేదనకు గురి చేయడమేనన్నారు. దీంతో విద్యార్థులకు సరైన విద్యను అందించలేని పరిస్థితి ఉన్నది. సర్వర్ సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.ఉపాధ్యాయులు సెలవులు అప్లై చేసుకోవడానికి లీవ్ యాప్ సమస్యలను తొలగిం చి సెలవులు పెట్టుకోవడానికి యాప్ లో మరల అవకాశం కల్పించాలి. కావున ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకొని ఉపాధ్యాయులను ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా ప్రోత్సహించాలని, ప్రభుత్వానికి ఉపాధ్యాయుల మధ్య గ్యాప్ లేకుండా అధికారుల చర్యలు ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు సాగర్, చంద్రశేఖర్, శ్రీరాములు, ప్రసాదు, రవిశంకర్ మరియు వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారతదేశానికి వెన్నుముక అయినటువంటి వ్యవసాయ రంగానికి కేం ద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అన్ని విధాల సహకరించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర రైతు సంఘం నాయకులు మలిశెట్టి జితిన్ ప్రభుత్వాలను కోరారు. ఆదివారం విలేకరుల సమావేశంలో జితిన్ మాట్లాడుతూ అన్ని రంగాలకు వ్యవసాయ రంగం ప్రధానం అన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకోకపోతే ఆహార సమస్య ఏర్పడే ప్రమాదం పొంచి ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి సహకరించకపోవడం వలననే టమోటా ధరలు 250కు చేరాయన్నారు. ఉల్లి ధరలు కూడ ఆకాశానంటే సూచనలు పొంచి ఉన్నాయన్నారు. భారతదేశంలో 50 శాతం మంది వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. గాలేరు నగరి, హంద్రీనీవా లాంటి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి చెరువులకు అనుసంధానం చేసి నీరు నింపాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు 50 శాతం రాయితీతో అందించాలన్నారు. రైతులు పండించే పంటలకు ప్రభుత్వ పర్యవేక్షణలో గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో నష్టానికి భీమా పథకం వ్యక్తిగతంగా ఇవ్వాలన్నారు. వాహనాలకు ఇస్తున్న పద్ధతిలోనే రైతులకు కూడ ఇవ్వాలన్నారు. శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలని చాలా కాలంగా రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. అయినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతు కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పది లక్షల వరకు ఆరోగ్యశ్రీ కింద వైద్య సదుపాయం కల్పించాలన్నారు. డ్రిప్పు ఇరిగేషన్ కు ఇస్తున్న రాయితీతోపాటు జీఎస్టీ అదే శాతంతో ప్రభుత్వమే భరించాలన్నారు. ఈ సమావేశంలో వెంకటయ్య, ప్రసాద్, రామాంజనేయులు, ప్రభయ్య, వెంకటేశు, మణి, నారాయణ, శివయ్య, వెంకటయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర-కడప : అధికార బలం అండ బలం ఆర్థిక బలం చూసుకుని ప్రభుత్వ అధికారు లు సైతం లెక్కచేయకుండా ఆరు కోట్ల పైబడి విలువ గలిగిన ప్రభుత్వ స్థలాన్ని పట్టపగలే మున్సిపల్ కార్యాలయం ఎదురుగా కబ్జాకు పాల్పడడం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఇదేమి దౌర్జన్యం అని చెప్పి చర్చించుకోవడానికి దారి తీసింది. బద్వేల్ మున్సిపాలిటీ గోపవరం పరిధిలో ఉన్నటువంటి 965 సర్వే నంబర్లు ఉన్నటువంటి పబ్లిక్ పర్పస్‌ను యదేచ్ఛగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం అధికార పార్టీ నాయకులకే చలామణి అవుతుంది. స్థలాన్ని ఇప్పటికే చిల్డ్రన్స్ పార్క్ కేటాయించి 130 కోట్ల నిధులలో ఈ పార్కు అభివృద్ధి కోసం 86 లక్షలు కేటాయించినప్పటికీ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పార్క్ అభివృద్ధి పనులు చేపట్టక పోగా కబ్జాదారులు కోర్టుకు స్టే తెచ్చుకున్నప్పటికీ ఆ స్టేఈ ప్లాట్ లకు సంబంధమే లేనప్పటికీ కబ్జాను దగ్గరుండి ప్రోత్సహిస్తున్న చందంగా మంది మార్బలను చూసి అధికారులు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో నోటీసులు ఇచ్చామనేటువంటి సాకుతో తప్పించుకునే విధంగా అధికారులు వివరిస్తున్నారని ఇది బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి ప్రజలకు అధికారులు విశ్వాసం వారన్నారు. ఇప్పటికే బద్వేల్ మున్సిపాలిటీ లో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలు కుంటలు వాగులు, చెరువులు సైతం కబ్జా గురిచేసి అధికార పార్టీ నాయకుల కన్ను ప్రభుత్వ స్థలాల పైన పడిందని అందుకు అధికారులు అడ్డొచ్చిన వదిలిపెట్టే ప్రసక్తే లేదని కబ్జా చేయడం ఎంతవరకు చదవమని ఆయన అన్నారు. ఇదే కొనసాగితే బద్వేల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ కార్యా లయం సైతం ఏమి మిగలవని కబ్జాకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. సిపిఎం పట్టణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి. భాగ్య లక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం మధ్యాహ్న భోజన కార్మికుల హమావేశం (సీఐటీయూ) స్థానిక ప్రభుత్వబాలికల కళాశాల ఆవరణలో జరిగింది .అనంతరం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బియ్యం ఇతర సామాగ్రి డీలర్ల నుండి స్కూల్ కు రవాణా చార్జీలులేనందునప్రభుత్వమే పాఠశాలకు సరఫరా చేయాలన్నారు. రాగిజావా పాయిసం వండినందుకు ఎటువంటి డబ్బులు చెల్లించలేదని తెలిపారు.మూడు నుండి నాలుగు నెలల పెం డింగ్ బిల్లులతో పాటు ప్రతి నెలా సకాలంలో బిల్లులు వేతనాలి వ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో మీసాల జయన్న లక్ష్మీదేవి హబీదూన్ సర్తాజ్ గౌసియా సులోచన పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



కడప డీఈవోపై విచారణ చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా విద్యాశాఖ అధికారి అక్రమ, బదిలీలు, అక్రమ డిప్యూటేషన్లు, అక్రమ వర్క్ అడ్జస్ట్మెంట్లు, అక్రమ సస్పెన్షన్లు , ప్రమోషన్లలో అక్రమాలు మొదలగు వాటిపైన పూర్తిస్థాయిలో విచారణ జరపాలని సర్వేపల్లి రాధాకృష్ణ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.వి గంగరాజు అన్నారు. స్థానిక వైయస్సార్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశం లోఆయన మాట్లాడుతూ విచారణ సమయంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురికాకుండా విచారణకు స్వచ్ఛందంగా సహకరించాలంటే తక్షణమే డీఈఓని తన పదవి నుంచి తప్పించి విచారణ జరపవలెనని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల ఆత్మ గౌరవానికి భంగం కలిగిస్తూ రకరకాలుగా సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేస్తున్నటువంటి వీడియోలు, వాయిస్ మెసేజ్‌లు వినిన తర్వాత ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కోసం పోరాడేటటువంటి సంఘం మన సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్స్ ఫెడరేషన్ బాధ్యత తీసుకుంటుందని తెలియజేశారు. ఉపాధ్యాయుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆత్మగౌరవం కోసం ఎంతవరకైనా పోరాడుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

పోలీసులపై రాళ్లదాడి అమానుషం

విశాలాంధ్ర-పులివెందుల: అన్నమయ్య జిల్లా పుంగనూరులో చంద్రబాబు పర్యటన సందర్భంగా జరిగిన ఘర్షణలో విధులు నిర్వహిస్తున్న ఉన్న పోలీసులుపై రాళ్లదాడి చేయడం అమానుషం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పాపన్న రాయల్ అన్నారు. స్థానిక అర్అండ్‌బి అతిథి గృహంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు అనునిత్యం ప్రజలకు ప్రజాప్రతినిధులకు రక్షణగా నిలుస్తున్న పోలీసులను దుర్భాషలాడడం అవమానపరచడం వారిపై దారి చేయడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ప్రజలకు శాంతిభద్రతలు అందిస్తున్న పోలీస్ వ్యవస్థకు వారి కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించేలా చట్టపరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యదేశంలో ఏ ఒక్క రాజకీయపార్టీ నాయకులు పోలీసులపై దాడులకు దిగడం ఆమోదయోగ్యం కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

గద్దర్ మృతి విచారకరం

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రజాగాయకుడు, విప్లవకవి గద్దర్ ఆకస్మిక మృతి విచారకరమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ మృతి సందర్భంగా ప్రజా శ్రేయస్సు కోసం గద్దర్ ఆటా పాటా ఎప్పటికీ మరువలేరన్నారు. సమాజానికి ప్రజా నాట్య మండలి ద్వారా గద్దర్ అందించిన సేవలు, ఉద్యమస్ఫూర్తితో పాడిన పాటలు చిరస్మరణీయమన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు గద్దర్ సేవలు ప్రజలు గుర్తుంచుకుంటారని తెలిపారు. కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. గద్దర్ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుడిని కోరారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో ఆదివారం ఆవోపా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెూమియో వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఆవోపా అధ్యక్షుడు పుల్లగూర గోవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరంలో సుమారు 180 మందికి వైద్యులు క్రిష్టిపాటి వెంకట శేషఫణి వైద్యచికిత్సలు చేశారు. అనంతరం వారికి ఉచితంగా మందులను అందజేశారు. కొప్పరపు రాజగోపాల్, రుష్యేంద్రమణి దంపతులతో పాటు వారి కుమారులు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఆవోపా ఆర్గనైజర్ సాయి సత్యనారాయణ, సెక్రటరీ రాధాకృష్ణ, కోశాధికారి రాము, శివ, కిరణ్, శివ, అరుణ్, సాయి కిరణ్, కౌశిక్, కిరణ్, సుధాకర్ పాల్గొన్నారు.

నేడు బి.మఠంకు ఎమ్మెల్యే రాక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని పలుగురోళ్లపల్లె పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మండలంలోని గ్రామాలలో ప్రజాసమస్యలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు వాలంటీర్ల ద్వారా చేరుతున్నాయా లేదా అని ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ఎంపీడీఓ వెంగమునిరెడ్డి పేర్కొన్నారు. ఉదయం 6గంటలకు పలుగురోళ్లపల్లె హరిజనవాడ, 7గంటలకు పలుగురోళ్ల పల్లె గ్రామం, 8గంటలకు జోకుపల్లె, 10గంటలకు కొత్తపల్లె, 11గంటలకు బ్రహ్మంగారి మఠం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాలకు ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, జడ్పీటీసీ ముత్యాల రామగోవిందారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు.

ఘనంగా పోలేరమ్మ జాతర

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని విశ్వనాధపురంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతర అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతుందని ఆలయ ధర్మకర్త వరం రెడ్డిప్రసాద్ తెలిపారు. ఆదివారం నగరంలోని రైల్వే ట్రాక్ విశ్వనాధపురంలో స్థానికులు పొట్టేలు కోళ్లు పొంగళ్ళు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించాలని తెలిపారు. ఈ ఆలయం పురాతనమైనదని తెలంగాణలో లాగా ఇక్కడ కూడా బోనాలు పండుగలాగా జరుగుతుందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా పోలేరమ్మకు జాతర జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అలాగే మధ్యాహ్నం పోలేరమ్మ జాతర సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ (కడప వేణు మాధవ్), అనంత కేశవ, శ్రీరాములు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివారం వారాంతపు కార్యక్ర మంలో భాగంగా పరిపాల నాధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరిం చాయి. పులివెందులకు చెందిన త్రిబులార్ రెస్టారెంటు (రాయలాపురం బిడ్జి పక్కన) శ్రీరాజా కళానిల యం డ్యాన్స్ మాస్టర్ రాజా నేతృత్వంలో చిన్నారులు చక్కటి జానపద, వెటరన్ నృత్యం చేశారు. వేయి నామాలవాడ వేంకటేశుడా, అడ్డెదు అడ్డేదు(జనపదం), ఇస్మార్ట్ శంకర. ...,మాయదారి చిన్నోడు మనస్సే లాగేసిండు, రంగు రబ్బ రబ్బ అంటుంది రంగు బర్సే, పండువెన్నెల్లో, జై బాలయ్య జై బాలయ్య.., పలికే గోరింక చూడవే నా వంక,పొట్టి పిల్ల పొట్టి పిల్లా, హే... ఉట్టి మీద కూడు ఉప్పు చేప తోడు... తదితర పాట లు ప్రేక్షకులను రంజింప జేశాయి. కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ రాజా,స్నేహిత అమృత హస్తం అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

కాలుష్యపు కోరల మాటున యర్రగుంట్ల..!

ఫ్లయాష్‌తో నరకయాతన- పట్టించుకోని యంత్రాంగం
స్పందనలో ఫిర్యాదుకు రంగం సిద్ధం- అవసరమైతే న్యాయపోరాటం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల కాలుష్యపు బారిన పడి ప్రజలు అతలాకుతలం అవుతున్న దృశ్యం స్పష్టంగా కనిపిస్తోంది. నాపరాయి పరిశ్రమలు, సిమెంటు రంగ పరిశ్రమల ద్వారా నిన్న మొన్నటి వరకు కాలుష్యాలను భరించిన ఈ ప్రాంత ప్రజలకు నేడు ఫ్లయాష్ బూడిద పెనుభూతంలా మారిందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. స్థానికులు వ్యాధుల బారిన పడేందుకు కారణం అవుతున్న ఫ్లయాష్ బూడిద ఇక్కడి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి (ఆర్టీపీపీ) పలు ప్రాంతాలకు సరఫరా అవుతున్న విషయం విదితమే. ఆర్టీపీపీ నుండి ప్రతి రోజు వందల సంఖ్యలో ట్యాంకర్లు, టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా రవాణా జరుగుతోంది. ముఖ్యంగా ఎర్రగుంట్ల మండలంలోని ఐసీఎల్, జువారి, కమలాపురం మండలంలోని భారతి సిమెంటు పరిశ్రమ, మైలవరం మండలంలోని దాల్మియా, తాడిపత్రి సమీపంలోని అల్ట్రాటెక్, బనగానపల్లె సమీపంలోని మహా సిమెంట్ పరిశ్రమలతో పాటు పలు ఫ్లయాష్ బ్రిక్స్ (సిమెంటు ఇటుకలు) తయారీ కేంద్రాలకు కూడా ఫ్లయాష్ బూడిద రవాణా అవుతోంది. ముఖ్యంగా ఎర్రగుంట్లలోని జువారి సిమెంటు పరిశ్రమకు రవాణా అవుతున్న ఫ్లయాష్ టిప్పర్లు తడి బూడిదను తీసుకెళుతూ రోడ్లపై కుప్పలు తెప్పలుగా బూడిదను విదిలిస్తూ వెళుతున్నాయి. కొద్ది సేపటికి అది ఆరిన పిదప గాలి వీచిన సమయంతో పాటు వాహనాలు వెళ్లే క్రమంలో వెదజల్లబడుతోంది. ముఖ్యంగా ప్రజలు శ్వాసకోశ, చర్మవ్యాదులు, నేత్ర సంబంధ వ్యాధులకు గురవుతున్నారు. ఆర్టీపీపీలోని ఫ్లయాష్ యాష్ ప్లాంటు వద్ద తొలుత నీటిలోని బూడిదను పక్కకు చేర్చి ఆరిన పిదప రవాణా చేయాల్సి ఉన్నప్పటికీ సిమెంటు పరిశ్రమల్లో దీనికున్న డిమాండ్ మేరకు నీటితో కూడిన బూడిదనే రవాణా చేయడం పరిపాటిగా మారింది. ఇందులో మరో అంశం దాగి ఉంది. తడి బూడిద రవాణా కారణంగా సదరు వాహనాల యజమానులకు టన్నేజీ రూపంలో అదనపు ఆదాయం సమకూరుతుంది.

ధనార్జనే ధ్యేయంగా: ఎర్రగుంట్లకు చెందిన ఓ ట్రాన్స్‌పోర్టు యజమాని ఫ్లయాష్ రవాణాలో నియమ నిబంధనలను పక్కకు రాజేసి వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫ్లయాష్ రోడ్లపై వెదజల్లుతూ వెళుతున్న సమయాల్లో ఆ ప్రాంత ప్రజలు సదరు వాహనాలను అడ్డుకున్న సమయంలో పోలీసులు రంగ ప్రవేశం చేయడం, సదరు యజమాని ఇకపై అలా జరగదంటూ సర్దిచెప్పుకోవడం సాంప్రదాయంగా మారింది. తిరిగి యథావిధిగా బూడిద నీటిని కార్చుకుంటూ వెదజల్లడం నిత్యకృత్యంగా మారింది. రాత్రి సమయాల్లో అడ్డుఅదుపు లేకుండా ఉంది. తెల్లవారి పురపాలిక పారిశుధ్య కార్మికులు బూడిద కుప్పలను తొలగించేందుకు నానా అగచాట్లు పడాల్సి వస్తోంది.

ఇంత జరుగుతున్నా ప్రభుత్వ సంబంధిత శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప వాతావరణ కాలుష్యాన్ని నివారించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించడంతో పాటు సదరు వాహనాల యజమానులపై కఠిన చర్యలకు ఉపక్రమించకపోవడం చర్చనీయాంశంగా మారింది. సదరు ట్రాన్స్‌పోర్టు యజమానికి రాబడిపై ఉన్న శ్రద్ధ ప్రజల ఆరోగ్యంపై లేకపోవడం పట్టణ ప్రజలు చేసుకున్న కర్మ కాబోలు. అధికారులు స్పందించని పక్షంలో పలువురు అభ్యుదయ వాదులు తొలుత స్పందన కార్యక్రమం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పిదప అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

బిజెపి కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్లలో బిజెపి కార్యాల యం ప్రారంభించి నట్లు బద్వేల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఉట్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిదిగా హాజరై నూతన కార్యాలయా న్ని ప్రారంభించిన టువంటి బిజెపి కడప జిల్లా అధ్యక్షుడు కర్నాటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ పోరుమామిళ్లలో బిజెపి కార్యాలయం ప్రారం భించడం చాలా సంతోషించదగ్గ పరిణామం అన్నారు. అందుకు సహకరించిన టువంటి నియోజకవర్గ ప్రజలకు, బీజేపీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి అనేక సంక్షేమ పథకాలన్నీ కూడా సుమారుగా 90% కేంద్ర ప్రభుత్వ నిధులతో నడుస్తున్నవేనని తెలిపాడు. ఈనెల 10న రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పాల్గొని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తమ నిరసన గళం వినిపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లు మార్చి తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, కేంద్రం అమలు చేస్తున్నటువంటి అనేకమైన విదేశాంగ విధానాలను, మోడీ హయాంలో దేశం సాధించినటువంటి అధిక ఆర్థిక అభివృద్ధిని రాష్ట్ర ప్రజలు. గ్రహిస్తున్నారన్నారు.. యువత, మేధావులు, విద్యావంతులు, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజు దగ్గరపడిందని దుయ్యాబెట్టారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పందరి, బిజెపి జిల్లా కార్యదర్శి రమణాచారి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి దంతిక పీరయ్య, బిజెపి సీనియర్ నాయకుడు కల్లూరి భాస్కర్ రెడ్డి, ఏబీవీపీ జిల్లా కార్యదర్శి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ గోపీనాథ్‌కు సత్కారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి ఒక్కరు మంచి ఆరోగ్యాలతో ఉండాలంటే. డాక్టర్ల సలహాలు సూచనలు తప్పనిసరి అని కొండ సుబ్బయ్య అన్నారు. దాదాపు 40 సంవత్సరాలు కడప నగరంలో డాక్టర్ గా సేవలందిస్తున్న డాక్టర్. కే గోపీనాథ్ ఆర్కే సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా శాలవా కప్పి పూలమాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కడప నగర టిడిపి ఉపాధ్యక్షులు. కొండ సుబ్బయ్య విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ కే. గోపీనాథ్ డాక్టర్ గా కడప నగరం శంకరాపురంలో 40 సంవత్సరాలుగా సేవలందిస్తూ కడప జిల్లా వ్యాప్తంగా మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారని అలాగే ఐఎంఏ. అధ్యక్షులుగా. మరియు బ్రాహ్మణ సంఘ సమాఖ్య నిర్వాహిడిగా కడప జిల్లా వ్యాప్తంగాఉచిత వైద్య శిబిరాలు ఎన్నో నిర్వహించి ప్రజల అభిమానం ఎంతో గొప్పగా పొందిన వ్యక్తి డాక్టర్ గోపీనాథ్ ని ఆయన ఈ వయసులో కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటూ ప్రజలకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సేవా సమితి అధ్యక్షులు. అబ్దుల్ రాయల్ కరిముల్లా. పాల్గొన్నారు.

రైట్ హ్యాండ్ చారిటి ఆధ్వర్యంలో రక్తదానం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి కళ అను గర్భిణీ పోరుమామిల్లలోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చేరగా ఆపరేషన్ నిమిత్తం హాస్పిటల్ వైద్య సిబ్బంది బి పాజిటివ్ రక్తం ఏర్పాటు చేసుకో వాల్సిందిగా తెలుపగా పేషెంట్ తాలూకా బంధుమిత్రులు రక్తం కోసం చివరి క్షణాల్లో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా ట్రస్ట్ వ్యవస్థాపకులు నాయబ్ రసూల్ స్పందించి పోరుమామిళ్లకు చెందిన షేక్ మున్వార్‌చే బి పాజిటివ్ రక్తం అత్యవసరంగా రక్త దానం చేపించారు. అంతే కాకుండా పట్టణంలోని మరో రెండు హాస్పిటల్స్‌లో రెండు యూనిట్ల ఏ పాజిటివ్ సమకూర్చారు. సంస్థ ఫౌండర్ రసూల్ ప్రసాద్‌లు అడిగిన వెంటనే, స్వచ్ఛందంగా రక్త దానం చేసినదుకు అభినందిస్తు, రక్త దానం చేయాలనే ఉత్సాహవంతులు దయచేసి స్వచ్ఛంద సేవకులు మాలాంటి స్వచ్ఛంద సేవా సంస్థలకు చేయూతనిచ్చి అత్యవసర పరిస్థితిలో రక్తమందక కొట్టుమిట్టలాడు తున్న రోగుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఎవరికైనా అత్యవసరంగా రక్తం కావాలనుకుంటే 8125991 900, వాట్స్ అప్ నంబర్ కి మెసేజ్ చేయాలని తెలిపారు.

పశుపోషకుల కోసమే బండలాగుడు పోటీలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : పశుపోషకులను దృష్టిలో పెట్టుకొనే బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. ఆదివారం ఒంటిమిట్ట మండలం చింతరాచపల్లె గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీ అనుపుల్లమ్మ అమ్మవారి జాతర సందర్భంగా గ్రామస్తులు మరియు దేవస్థానం కమిటీ మెంబర్ కృష్ణ ఆధ్వర్యంలో జాతర కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేకువజామున అమ్మవారికి ఆసాద కథలతో ప్రారంభమై గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పొంగళ్లు, జంతుబలులతో ఆసాది కథతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ముఖ్యంగా గ్రామదేవతలకు అత్యంత అద్భుతంగా అలంకరణ చేశారు. అనంతరం 3 గంటల నుంచి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఒంటిమిట్ట మండల యువ నాయకులు చింతరాచపల్లె సర్పంచ్ ప్రతినిధి బొద్దే రమణ ఆధ్వర్యంలో బండ లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తిలకించేందుకు మండలంలోని రైతులు పశుపోషకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా గ్రామ కమిటీ ధర్మకర్త కృష్ణమనాయుడు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొదటి బహుమతి ఎద్దులకు మేడా మల్లికార్జున చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చింతరాచపల్లె సర్పంచ్ ప్రతినిధి బొద్దే రమణ, ఒంటిమిట్ట మండల వైసీపీ కన్వీనర్ గజ్జల శ్రీనివాసులురెడ్డి, కదిరయ్య, ఎర్రయ్య, కృష్ణమనాయుడు, మీనుగ వెంకటసుబ్బయ్య, సిద్దవటం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాసాల నరసింహనాయుడు (పుల్లారెడ్డి), డీలర్ ఓబులేసు, మనోహర్ నాయుడు, శంకర్‌దాదా, తాతయ్య, గోళ్ల రామభద్ర, వెంకటరమణ, జి.వేణు, పాలగిరి మల్లికార్జునరెడ్డి, ఊటుకూరు రాజేశ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామకృష్ణ, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

సిరులు కురిపిస్తున్న ఖర్జూర

విశాలాంధ్ర-పులివెందుల: ప్రస్తుత సమయంలో సాగు చేసిన ఖర్జూర పంట సిరులు కురిపిస్తోంది. ఇప్పుడిప్పుడే రైతులు కూడా ఖర్జూర పంటపై ఆసక్తి చూపుతున్నారు. సాగుకు అలవాటు చేసుకుంటున్నారు. సాలుమీద సాటు దున్నితే చచ్చునేలను కూడా పండించగల సామర్థ్యం రైతుకు ఉంది. అలాగే సాగు గురించి కొత్తగా ఏ ఒక్క అవకాశం దొరికినా రైతు వదలడు. కలిసి వచ్చిన అదృష్టాన్ని సద్వినియోగం చేసుకునేందుకు రైతు ఎంతో తాపత్రయపడతాడు. అసాధ్యమైనది సుసాధ్యం చేయడం కోసం అన్నదాత ఎంతో కష్టిస్తాడు. సాధారణంగా పులివెందుల ప్రాంతంలో ఉద్యాన, ఆహార ధాన్యాల, వాణిజ్య, పూదోటలు, ఆకుకూరలు వంటి పంటలు సాగించడం అలవాటు. దశాబ్దాల కాలంగా ఇలాంటి ఇలాంటి పంటలనే సాగిస్తూ జీవనం సాగిస్తున్న రైతన్నకు కొత్త సాగు పై దృష్టి సారించాడు. ప్రస్తుతం ఖర్జూర పంట రైతు ఇంట సిరులు పండిస్తోంది. కొత్త రకపు సాగును రైతులు ఇప్పుడిప్పుడే అలవాటు చేసుకోవడం కనిపిస్తుంది. ఈ పంట పులివెందుల నియోజకవర్గంలో అక్కడక్కడ సాగు చేసినట్లు తెలుస్తోంది. వీటి దిగుబడి కూడా ప్రస్తుత సమయంలో మార్కెట్లో కనిపిస్తోంది. వీటి ధర కిలో వంద రూ.200ల వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఇవి ఆరోగ్యానికి కూడా ఎంతో శ్రేష్టమైనమని వైద్యులు వ్యాఖ్యానిస్తున్నారు. ఖర్జూర పంట సాగుపై పులివెందుల నియోజకవర్గ ప్రాంత రైతులు కూడా ఆసక్తి చూపిస్తున్నారు ఎడారి దేశాలైన అరబ్ దేశాలలో పండే ఈ ఖర్జూర పంట సీమ ప్రాంతంలో కూడా సాగు చేస్తూ రైతులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సాగు సమయంలో కాస్త ఖర్చు ఎక్కువైనప్పటికీ నాలుగు లేదా ఐదు సంవత్సరాల నుండి దిగుబడి చేతికందడం ప్రారంభమవుతుందని సాగు రైతులు చెబుతున్నారు. ఒక్కసారి మొక్కలు నాటితే 7 లేదా8 దశాబ్దాల పాటు పంట దిగుబడి వస్తుందని సాగు రైతులు చెబుతున్నారు ఖర్జూర మొక్కలను నాటే ముందు భూసార పరీక్షలు చేయించుకోవాల్సి ఉంది. దీనివల్ల సాగుకు అనుకూలమా లేదా అనేది అంశం ఈ పరీక్షలు ద్వారా తెలుసుకునే అవసరం రైతులకు ఉంది. కర్నూలు జిల్లా బనగానపల్లి సమీపంలోని యాగంటి కృషి విజ్ఞాన కేంద్రంలో భూసార పరీక్షలు చేయించినట్లు ఒక రైతు తెలిపారు ఎకరానికి 78మొక్కలు నాటాలని వాటిలో 70 ఆడ మొక్కలు, 8 మగ మొక్కలు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రస్తుతం ఖర్జూర మొక్కలు తమిళనాడు రాష్ట్రంలోని క్రిష్ణగిరి మండలం, నుంచి కొనుగోలు చేయవచ్చని రైతు వెల్లడించారు. పులివెందుల నియోజకవర్గంలో కృష్ణా జలాలు కూడా అందుబాటులో ఉన్నాయి. సాగుకు సాగునీటి సమస్య కూడా రైతులు వెల్లడిస్తున్నారు. ప్రభుత్వాలు స్పందించి ఖర్జూర పంట సాగు చేసే రైతులకు ఏదైనా వెసులుబాటు కల్పిస్తే బాగుంటుందన్న అభిప్రాయం రైతుల్లో వ్యక్తమవుతోంది.ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

పీసీసీ అధ్యక్షులకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాయలసీమ జిల్లాల అసెంబ్లీ సమన్వయ కమిటీ కన్వీనర్ల మీటింగ్ కోసం జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్ర రాజుకి, కార్యనిర్వాహక అధ్యక్షులు రాయలసీమ జిల్లాల ఇన్చార్జ్ జంగా గౌతమ్‌కి కడప జిల్లా కార్మిక విభాగం నాయకులు కడప రైల్వే స్టేషన్లో ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్ర మంలో కడప నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, ఏఐసీసీ మెంబర్ గుండ్లకుంట శ్రీరాములు, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెన్నపూస మధు రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు, నగర అధ్యక్షుడు హరి, నగర మహిళా అధ్యక్షు రాలు లావణ్య, కార్మికవిభాగం నాయకులు హబీబ్, ఉదయ్ కేశవ్ కుమార్, పెనుబాలవిక్కి, ఆటోయూనియన్ నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలువలకు భూమిపూజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద నుండి మల్లేలమ్మ గుడి వరకు రూ.85 లక్షలతో రోడ్డు మరియు డ్రైనేజి కాలువకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి భూమిపూజ చేశారు. ప్రొద్దుటూరులో కొన్ని సంవత్సరాలుగా గత పాలకులు పట్టించుకోకుండా ప్రజలకు అసౌకర్యంగా ఉన్న రోడ్డును భూమిపూజ చేయడం జరిగిం దన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి చాలా తేడా ఉందని, కోట్లాది రూపాయలతో ప్రొద్దుటూరును అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోపవరం పంచాయతీ సర్పంచ్ గద్దె మోష, ఉపసర్పంచ్ రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ దేవిప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, వైకాపా నాయకులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతి విచారకరం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఉమ్మడి రాష్ట్రాల విప్లవ కవి, గేయ రచయిత, గాయకుడు, ప్రజాకవి గద్దర్ మృతి బాధాకరమని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు అన్నారు. ఆదివారం గద్దర్ మృతి వార్త తెలుసుకున్న బొబ్బిలి రాయుడు విశాలాంధ్రతో మాట్లాడు తూ ఆయన మృతితో రాష్ట్రంలో కార్మికులకు, కర్షకులకు ఈయన మృతితో మూగ బోయిందని ఆయన అన్నారు. ఆయన ఎన్నో సంఘాల తరపున ప్రభుత్వాల తరపున పోరాటాలు చేసి ఎన్నో సంస్కరణలు తెచ్చిన వ్యక్తి గద్దర్ అని ఆయన మనమధ్య లేకపోవడం బాధాకరమ న్నారు. ఈయన లాంటి వ్యక్తులు మన మధ్య ఉంటే ప్రజా సమస్యలు పరిష్కరించబడతాయని ఇలాంటి వారు లేకపోవడం బాధాకరమని ఆయన మృతి రాష్ట్రానికి, విప్లవ సంఘానికి తీరని లోటు అని ఈయన మృతి పట్ల ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

విశాలాంధ్ర-కొండాపురం: అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. విజయవాడ రైతుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమావేశానికి వెల్లనివ్వకుండా జిల్లా వ్యాప్తంగా రైతులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం ప్రభుత్వం దురహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు.

విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన నరికే నరసింహ (18) విద్యుత్ ఘాతంతో మృతి చెందడంతో ఆదివారం నాడు రాజంపేట యువ నాయ కుడు మేడ విజయ శేఖర్ రెడ్డి అతని మృతికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. నరికే సుబ్బయ్య హెూంగార్డుగా పనిచేస్తూ స్థానిక ఎస్ఐ వాహనానికి డ్రైవర్‌గా ఉన్నారు. ప్రతి ఒక్కరితో సన్నిహితంగా ఉంటూ డిపార్ట్మెంట్ మన్ననలు పొందేవాడు. అలాంటి వ్యక్తికి అకస్మాత్తుగా కుమారుడు విద్యుత్ ఘాతంతో మృతిచెందడంతో పోలీసులు తోటి సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. అతని పెద్ద కుమారుడైన నరికే నరసిం హ విద్యుత్ ఘాతంలో అకాల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని అభయహస్తం అందించారు. ఎస్ఐ మధుసూదన్ రావు తోటి సిబ్బంది సుబ్బయ్య కుటుంబాన్ని పరామర్శించారు. తోటీ సన్నిహితులు పిసి మల్లీ, హెచ్ సి సుబ్బరాజు, మధు, చైతన్య, హెూంగార్డు రాజా, పుల్లయ్య సిబ్బంది పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

10న ఉపాధి గ్రామ సభలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా జరిగిన ఉపాధి హామీ పనుల్లో 17సామా జిక తనిఖీ బృందాలు ఏర్పాటుచేశారు. ఈ సమావేశం ఉద్దేశించి ఈనెల 10వ తేదిన ఆ ప్రభుత్వ పాఠశాలలో, సచివాలయాలలో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ తనిఖీ బృందాలు సమావేశాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని ఉపాధి ఏపీఓ డా.వసంతకుమార్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీలలో ఉన్న సర్పం చులు, ఎంపీటీసీలు, ప్రజలు హాజరై చేసిన ఉపాధి హామీ పనులను అధికారులకు తెలియజేయాలన్నారు. 10వ తేది 11గంటలకు రేకులకుంట పంచాయతీ సమావేశం ఉంటుందని, 9వ తేదిన డిరసవంచ పంచాయతీ పరిధిలో పెద్దరాజుపల్లె ఎంపీపీ పాఠశాల, 7వ తేదిన దిగువ నేలటూరులో గ్రామసభ, 10వ తేదిన గొడ్లవీడు పంచాయతీలో సచివాలయంలో ఉదయం 10 గంటలకు ఉంటుందని తెలిపారు. తోట్లపల్లె పంచాయతీ సచివాలయంలో సాయంత్రం 3గంటలకు సమావేశాలు ఉంటాయని అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. సంబంధించిన శాఖలు కూడ ఈ గ్రామ సభలో పాల్గొని తర్వాత మండల కేంద్ర పరిధిలోని ఉపాధి కార్యాల యం వద్ద బహిరంగ సామాజిక తనిఖీ 17వ ఓపెన్ ఫోరం జిల్లా అధికారు లు, మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీఓ వెంగ మునిరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సర్పంచులు, వెలుగు సిబ్బంది, సోషల్ ఆడిట్ తనిఖీ బృందాలు, ఎస్ఆర్పీలు, డీఆర్సీలు, సచివాలయం ఇంజనీర్లు, ఉపాధి సిబ్బంది హాజరుకావాలన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

విద్యుత్ ఉద్యోగుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం:ఏఐటీయూసీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన దీర్ఘకాలికమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు ఏడవ తేదీన తిరుపతి నగరంలో తలపెట్టిన మహా ధర్నాను రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత భగ్నం చేయడానికి ఆదివారం అన్నమయ్య జిల్లాలో విద్యుత్ ఉద్యోగులను అక్రమంగా అరెస్టు చేయడం పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా విద్యుత్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పిన వాగ్దానాలు అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందారని ,రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన వాగ్దానాలను అమలు పరచాలని కోరుతూ విద్యుత్ ఉద్యోగులు ఐక్యంగా రాష్ట్రంలో ఆందోళనలో బాట పట్టారని , సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకుండా కార్మిక ఉద్యోగ ఆందోళనలను పోలీసుల చేత అణిచివేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. విద్యుత్ ఉద్యోగులకు 45% ఫిట్మెంట్ తో పిఆర్సి ఇవ్వాలని, విద్యుత్ కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాం డ్ చేశారు. జెఎల్ఎం గ్రేడ్ - 2 ఎనర్జీ అసిస్టెంట్లకు ప్రొహిబిషన్ డిక్లేర్ చేసి. ఇతర ప్రధాన సమస్యలు పరిష్కరించా లని కోరారు. విద్యుత్ ఉద్యోగులను ఇపిఎఫ్ నుండి జిపిఎఫ్ గా మార్చాలని కారుణ్య నియామకాలలో అడ్డగోలు నిబంధనలు పెట్టకుండా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అక్రమ మట్టి తవ్వకాలు ఆపేదెవరు?

విశాలాంధ్ర -రామసముద్రం : అక్రమ మట్టి తవ్వకాలు ఆపే దెవరు అంటూ ప్రజలు ప్రశ్ని స్తున్నారు. అన్న మయ్య జిల్లా రామసముద్రం మండలంలో అక్రమ మట్టి తౌకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వం తప్పని సరిగా మట్టి తవ్వకాలు చేసుకోవాలంటే నిబంధనల మేరకు పన్నుచెల్లించాల్సి ఉంటుంది. అయితే అందుకు విరుద్ధంగా ఎక్కడపడితే అక్కడ చెరువులలో మట్టి తవ్వకాలు యదేచ్ఛగా జరుపుతున్నారు ఇదేమని ప్రశ్నించే అధికారి కరవయ్యారు. వాల్టా చట్టం అడుగడుగునా తూట్లు పడుతోంది. ప్రభుత్వానికి రావాల్సిన పన్ను లక్షలాది రూపాయలు నష్టపోవాల్సి వస్తోంది. రెవిన్యూ పోలీస్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీష అక్రమమట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అనుమానాస్పదస్థితిలో యువతి మృతి.

విశాలాంధ్ర - పీలేరు: పీలేరు మండలం బాలం వారి పల్లి పంచాయతీ గుజ్జం వారి పల్లి గ్రామంలో ఓ యువతి అనుమానస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన పీలేరు మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు పీలేరు మండలం బాలం వారిపల్లి పంచాయతీ, గుజ్జం వారి పల్లెకు చెందిన రమణ,మేనక దంపతుల కుమార్తె కీర్తి (17)సదుం మండలం తాటి గుంటపాలెం పంచాయతీ చెరువు కట్టకింద కాలువ పక్కన యువతి మృతుదేహం కనపడడంతో గ్రామస్తులు పలురకాలుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచా రం తెలుసు కున్న పీలేరు సిఐ మోహన్ రెడ్డి తమ సిబ్బందితో ఘటనా స్థలం చేరుకొని మృతుదేహాన్ని పరిశీలించారు.యువతి మృతిపై పోలీసులు అన్నికోణాల్లో దర్యాప్తు చేపట్టారు. పూర్తివివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

7న జాతీయ చేనేత దినోత్సవం నిర్వహణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 9వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదేశాల మేరకు ఈనెల 7వ తేదీ సోమవారం రాయచోటి పట్టణంలో "9వ జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీ" నిర్వహించబడునని జిల్లా చేనేత జవుళి శాఖ అధికారి పి. శ్రీనివాసుల రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్(బంగ్లా) నుండి మహాత్మా గాంధీ విగ్రహం కూడలి మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఎన్జీవో హోం వరకు చేనేత కార్మికులు, నాయకులు విద్యార్థులతో గొప్ప ర్యాలీ నిర్వహించబడునన్నారు. అనంతరం ఉదయం 10 గంటలకు ఎన్జీవో హోం నందు చేనేత దినోత్సవ సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు, చేనేత నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొనవలసిందిగా ఆ ప్రకటనలో ఆయన కోరారు.

కోరిన కోర్కెలు తీర్చే గంగమ్మ తల్లి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భక్తుల కోరిన కోర్కెలు తీర్చే వరప్రదాయిని దేవరాయ నల్ల గంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తులుతో కిక్కిరిసింది. వేకువ జామునుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు..అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు అమ్మ వారికి బోనాలు సమర్పించి తమ మొక్కుబడులు తీర్చుకు న్నారు. ఆలయ నిర్మాణ కర్త మునగా మురళీ స్వామి, ఈఓ కొండారెడ్డి భక్తులుకు వసతి సౌకర్యాలు కల్పించారు.

ఉపాధ్యాయులను వేధించడం తగదు

విశాలాంధ్ర-సుండుపల్లె : 117 జీవో ప్రకారము ఇటీవల బదిలీలపై మరియు ప్రమోషన్లపై వెళ్లిన ఉపా ధ్యాయులకు గత రెండు నెలలుగా జీతాలు అందటం లేదని, ఉపాధ్యా య సంఘాలు రాష్ట్ర అధికారులను ప్రశ్నించడం వల్ల ఉపాధ్యాయుల పైన లేనిపోని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని పిఆర్టియు సుండుపల్లి మండల అధ్యక్షుడు నాగరాజు నాయక్ తెలిపారు. ఆదివారం సుండుపల్లెలో ఒక ప్రకటనలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులందరూ సకాలంలో పాఠశాలకు హాజరవుతున్నారని పాఠశాలలో నెట్వర్క్ సరిగ్గా లేకపోవడం వల్ల సర్వర్లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల ముఖ ఆధారిత హాజరు సరియైన టైంలో కొంతమందిది పడటం లేదని ఐదు పది నిమిషాలు ఆలస్యంగా పడుతున్నాయని విషయాన్ని తెలియజేస్తున్నామన్నారు. 95 శాతం పైబడి ఉపాధ్యాయులు సకాలంలో హాజరు వేస్తున్నారని కొన్ని ఇతర సమస్యల వల్లనే కొంతమంది సరైన టైంలో వేయలేకపోతున్న విషయాన్ని కూడా అధికారులు గమనించాలన్నారు. గతంలో ఉన్న జీవోల ప్రకారం ఎవరైనా ఉద్యోగి మూడు పర్యాయములు ఆలస్యంగా వెళితే అర్ధ రోజు సెలవు వేసేవాళ్ళు అన్నారు. అలాంటి నియమ నిబంధనలను తుంగలో తొక్కి 9 గంటలు దాటి ఒక్క నిమిషం ఆలస్యమైనా సెలవు వేయాలని నిర్ణయించడం తగదు అన్నారు. ఇలాంటి బెదిరింపుల ధోరణి మాని స్నేహపూరిత వాతావరణంలో పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులకు చక్కటి విద్యాభ్యాసం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

చంద్రబాబువి దిగజారుడు రాజకీయాలు

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిది టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు వలే దిగజారే తత్వం కాదని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దు ల్ కలీమ్ అన్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ కార్యదర్శి వెంకట రమణ(రాయుడు)తో కలిసి ఆయన మాట్లాడుతూ పుంగనూరు, అంగళ్లులలో జరిగిన విధ్వంసానికి , పోలీసులు, ప్రజలపై జరిగిన దాడులకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణ మన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేశానని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు నాయుడు జలాశయాల పరిశీలన పేరిట సాగిస్తున్న యాత్ర రైతుల ప్రయోజనాల కోసం ఉద్దేశించినది కాదని, కేవలం రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఘర్షణలకు ఆజ్యం పోసి శాంతి భద్రతల సమస్యను సృష్టించేందుకే అన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయని పెద్దమనిషి, పుంగనూరు, తంబళ్లపల్లె నియోజకవర్గం వర్గాల్లో రైతుల శ్రేయస్సు కోసం నిర్మించ తలపెట్టిన మూడు ప్రాజెక్టుల నిర్మాణానికి కోర్టులో కేసులు వేయించి అడ్డుకోవడం దారుణమన్నారు. చంద్రబాబు నాయుడు వలే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా ఒక మెట్టు దిగి తన అభిమానులు, అనుచరులను ఉసిగొలిపితే చంద్రబాబు నాయుడును గానీ, లోకేష్ ను గానీ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అడుగుపెట్టనివ్వమన్నారు. అయితే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడరని, ప్రజలకు సేవలు అందించడం ద్వారా వారి మనసులను గెలుచుకుంటారన్నారు. కుట్రలు, కుతంత్రాలు, వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు నాయుడు కేరాఫ్ అడ్రస్ అని, ఆయనకు ఈ విద్యలు పుట్టుకతో వచ్చాయని విమర్శించారు.

రూ.50 లక్షలతో ఆసుపత్రి ల్యాబ్ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర- రామాపురం : స్థానిక పీహెచ్సి పరిధిలో ఆసుపత్రి ల్యాబ్ భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరు కాగా వాటి భూమి పూజ పన్నులు ఆదివారం గుత్తేదారు కొండ బలరాం రెడ్డి సారథ్యంలో జెడ్పిటిసి మాసన వెంకటరమణ. సర్పంచుల సంఘం అధ్యక్షులు అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డిలు భూమి పూజను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసుపత్రికి అన్ని వసతులు ఉండిన ల్యాబ్ సౌకర్యం సక్రమంగా లేకపోవడం వల్ల ఓపికి నిత్యం రోగుల సంఖ్య పెరుగుతుండడంతో ల్యాబ్ నిర్మాణం అవసరం ఉందని శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను సంప్రదించి ప్రత్యేక నిధులు మంజూరు చేయడం హర్షనియమని వారన్నారు. ఈ ల్యాబ్ ఏర్పాటు చేయడం వల్ల అన్ని రకాల వ్యాధులకు సంబంధించి దూర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని రకాల పరీక్షలు శాస్త్ర పరీక్షలు నిర్వహించబడతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ్ రెడ్డి. మాజీ ఎంపీపీ జనార్ధన్ రెడ్డి. వెంకటకృష్ణారెడ్డి. రమేష్ రెడ్డి. ప్రసాద్ రాజు సూర్యనారాయణ రెడ్డి. ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 7 తేదీన చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. విజయవాడలో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్ళనీయకుండా పోలీసులు ముందస్తు అరెస్టులలో భాగంగా ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా కార్యదర్శి రంగారెడ్డిని అదుపులోకి తీసుకొని స్టేషన్ తరలించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళుతున్న రైతు సంఘం నాయకులను పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్ట్ చేయడం శోచనీయమన్నారు. సమస్యలు పరిష్కరించమని అడిగితే ప్రభుత్వానికి చేతకాక ఇలా అక్రమ అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.రైతులతో పాటు కౌలు రైతులకు కూడా తమ సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేయాలని 26 జిల్లాల నుంచి రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులతో కలుపుకొని నిరసన కార్యక్రమం కొనసాగించడం కోసం వెళుతున్న రైతు సంఘం నేతలను ఎక్కడ వారిని అక్కడ దిగ్బంధం చేయడం దారుణమన్నారు. ఎంతమందిని అరెస్టు చేసినా ఉద్యమాలు కొనసాగించి రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

మానవత్వానికి మాయని మచ్చ చుండూరు నరమేదం

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ కూడలిలో అంబేడ్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి చుండూ రు నరమేదంలో అశువులు బాసిన మృతవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలమహనాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, జాస్ అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండ్లురూ రాజేశ్వరి,బి.యస్.పి,పార్టీ పీలేరు నియోజకవర్గ ఇంచార్జి చీకటిపల్లి ఎర్రప్ప,రాష్ట్ర గిరిజన సమైక్య పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్,ఎ.పి,యం,పి,యస్,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వేలూరు గురునాథం, మాలమహాసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిగారి వెంకటస్వామి,డి.బి.యస్, యాప్,జిల్లా అధ్యక్షులు బద్దె భానుప్రకాష్, లు మాట్లాడుతూ పుట్టుకతో సంక్రమించె కొన్ని ఆధిపత్య హక్కులను ప్రశ్నించడం మొదలు పెట్టింది దళిత సమాజం దళితులలొ వస్తున్న ఈ ప్రశ్నించే స్వభావాన్ని జీర్ణించుకొలెకపొయిన అగ్రవర్ణాలు, ఎప్పటికప్పుడు దళితుల మీద దాడులకు, దోపిడీలకు తెగబడుతూనే ఉన్నాయి. ఆ క్రమంలో జరిగిన మరొక అమానుష కాండే మానవత్వానికి మాయనిమచ్చ చుండూరు నరమేధమన్నారు. కార్యక్రమంలో మాలమహనాడు సీనియర్ నాయకులు కె గట్టప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,జాస్ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ గుండ్లురూ సదాశివ, పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనాసి వెంకట్రామయ్య, ఎ,పి,మాలమహనాడు నాయకులు బొప్పసముద్రం దామోదర్, మచ్చ రెడ్డెయ్య, చీకటిపల్లి మల్లికార్జున, దప్పేపల్లి అనంద్,మద్దెల గంగాధర్, గుండ్లురూ రవీంద్ర,పాటూరి ప్రసాద్, మూడే రమేష్ నాయక్,గుర్రం లోకనాథం,ద్వారక, ప్రసాద్ పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి దేవేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని మున్సిపాలిటీలలో నెలకొన్న సమస్యల పై గతంలోని ఆందోళన కార్యక్రమంలో నిర్వహించిన భాగంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు మినిట్స్ రిలీజ్ చేయకపోవడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మనెంట్ చేస్తానని నమిచ్చి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగన్నర సంవత్సరాలు దాటుతున్నా కార్మికులు సమస్యలు మాత్రం పట్టించుకోలేదని అందులో భాగంగా ఆదివారం ఉదయం మదనపల్లి మున్సిపాలిటీ నందు పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులు పెద్ద ఎత్తున చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించుకోవాలని పెద్ద ఎత్తున దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు కూడా చేస్తామని. 7 తారీఖున స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, వాసు, పృథ్వీరాజ్, మధు, నాగరాజు, వరప్రసాద్,గోపాల్,ఇంద్రాణి, తిరుమలప్ప, భాగ్యమ్మ, రత్నమ్మ, లోకేష్, కార్మికులు పాల్గొనడం జరిగింది.

మృతుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర- నందలూరు : ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలైన మండలంలోని చింత లకుంట గ్రామా నికి చెందిన పప్పు వెన్నెల తండ్రి పప్పు రామచంద్రారెడ్డికి 8 లక్షలు, ఆడపూరు గ్రామానికి చెందిన కె. వెంకట సుబ్బమ్మకి రెండు లక్షలు చెక్కులను రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ఆదివారం రాజం పేటలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాలగిరి మల్లికార్జున్ రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ రామ మోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, నందలూరు మండల ఆర్ఐ సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పక ధరించాలి: ఎస్ఐ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ కలిగి ఉండాలని రాయచోటి ట్రాఫిక్ ఎస్ఐ రఫీ అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు విధిగా హెల్మెట్ ను ధరించా లని సూచించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం వల్ల కొంతవరకు తమ ప్రాణాలను కాపాడుకోవచ్చునన్నారు.మైనర్ యువకులు బైక్లు నడిపితే ఆ బాధ్యత తల్లిదండ్రులే వహించవలసి వస్తుందని, యువకు లు బైక్లను మితిమీరిన వేగంతో నడిపితే లైసెన్స్తోపాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. పాదుచారులు రోడ్డు దాటేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా చూసుకొని దాటాలి. రాంగ్ రూట్లో వాహనాలు నడపరాదు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు అన్నారు. ఫుట్ పాత్ల పై దుకాణదారులు ఆక్రమిస్తే భారీ జరిమానా విధించనున్నారు. నిబంధనలు పాటించని వారికి జరిమానాలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు నిబంధనలు పాటించి సహకరించాలని కోరుతున్నారు.

రక్త దాన శిబిరానికి భారీ స్పందన

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణ కేంద్రంలోని స్థానిక ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలలో ఆదివారం కరెస్పాండెన్స్ నంద కిషోర్ అధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరానికి భారీ స్పందన వచ్చింది. రక్తదాన శిబిరానికి యువకులు మరియు ముఖ్యంగా స్త్రీలు ఉత్సాహంగా పాల్గొని రక్త దానం చేశారన్నారు. దాదాపు 80 మందికి పైగా రక్త దానం చేయడం హర్షణీయమన్నారు. ఫ్యూచర్ మైండ్స్ స్కూల్ పేరెంట్ ఒకరు గత రెండు సంవత్సరాలుగా తెలియని జబ్బుతో బాధ పడుతున్నారనీ అతనికి ప్రతి 15 రోజులకు ఒకసారి రెండు యూనిట్ల బ్లడ్ ఎక్కించకుంటే ప్రాణాపాయ స్థితికి వెళ్ళే అవకాశం ఉందన్నారు. ఇటువంటి పరిస్థితిలో అతని పరిస్థితి గమనించి తమ స్కూల్ నందు బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు. మానవత్వంతో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలి పారు. హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు పి. వెంకట రమణ, మానవత గౌరవ అధ్యక్షు లు తుంగా రమణా రెడ్డి, యస్. శివరాజు, అధ్యక్షులు యస్. అబ్దుల్లా మరియు యు.పి.రాయుడు పాల్గొని స్వచ్ఛందంగా పాల్గొని సేవ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ మైండ్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. రామాంజులు బృం దం ఖలేషా, ప్రియ, శిరీష తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా విద్యా ర్థులు వాలంటీర్ గా ఉత్సాహంగా పాల్గొని ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు.

40వ జాతీయ రహదారిపై పెరిగిన కంపచెట్లు

విశాలాంధ్ర-రామాపురం: కర్నూలు 40వ జాతీయ రహదారిలో రోడ్డుకు ఇరుపక్కల పెరిగిన కంపచెట్లువలన వాహన దారులకు. పాద చర్లకు. ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. రాత్రి వేళల విషపురుగుల సంచారం ఎక్కువైనందున వాటిని తట్టుకొని దాటుకుండే పరిస్థితిలో తీవ్ర ప్రమాదాలు కూడా తప్పడం లేదు. జాతీయ రహదారికి మధ్యలో రామాపురం. గువ్వలచెరువు. గంగనేరు. కొండవాండ్లపల్లి. టోల్గేట్ బండపల్లి బ్రిడ్జి. దర్గా బ్రిడ్జి. రామాపురం బ్రిడ్జి. పైన కూడా బార్కెట్ బారి గట్ల పైన రేగు. జిల్లేడు. సర్కార్ కంపచెట్లు. బలంగా మలిచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. దారిలో పెట్రోల్ బంకు దగ్గరికి వెళ్లాలన్న కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దారిలో వెళ్లేటప్పుడు ఏమైనా ప్రమాదం జరిగిన పట్టించుకునే వాళ్ళు లేరు. జాతీయ రహదారి సిబ్బంది చోద్యం చూస్తున్నారు. దానికి తోడు మండల కేంద్రమైన రామాపురం. గువ్వల చెరువు తదితర ప్రాంతాల లో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన వీధి దీపాలు నామమాత్రం కూడా వెలగడం లేదు. ఇటీవల గువ్వల చెరువు ఘాటు నుండి రాయచోటి రింగురోడ్ వరకు సుమారు గత రెండు నెలలుగా 25 రోడ్డు ప్రమాదాలు జరిగాయి.అయినా పోలీసులు ఎంత జాగ్రత్తలు తీసుకున్న ఈ పిచ్చి మొక్కల పెరగడం వల్ల ప్రమాదాలు నియంత్రిం చడం గగనమవుతుందనీ పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రజలే.. ప్రథమం

- అభివృద్ధి, సంక్షేమమే ఆయన నైజం
- అవినీతిని ఎండగడుతూ.. ప్రజల్లో చైతన్యం నింపుతున్న ప్రతిపక్ష నేత
- రాష్ట్ర ప్రజానీకం చంద్రబాబుకు బ్రహ్మరథం పడుతున్నారు
- యుద్ధభేరి.. వైసిపి నేతల గుండెల్లో భయం పుట్టిస్తోంది
- ప్రజల్లో మార్పు మొదలైంది.. రానున్న ఎన్నికల్లో టిడిపిదే అధికారం : చమర్తి



విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ప్రజలే.. ప్రథమం అని అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యత ఇస్తూ కడప జిల్లాలోనే రాజంపేట నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉండేలా సమస్యల పరిష్కారంలో తనదైన ముద్రను వేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని,ఆయన అమలు చేసిన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పేదలహితానికి దోహదపడేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, టిడిపి నేతల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టించారు. గత టిడిపి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రజలు సంతృప్తి చెందేలా పార్టీ రహితంగా అందించడంలో ముందు వరుసలో నిలిచారు.. నియోజకవర్గంలో టిడిపి అందిస్తున్న సేవలకు బడుగు, బలహీన వర్గాల వారు ఎక్కువ శాతం మంది ప్రజలు సంతృప్తి చందడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు 13 ఏళ్ల పాలనాధాక్షతకు నిదర్శనం తెలుగుదేశం పార్టీ అని ప్రముఖ విద్యావేత్త, టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ఆయన నైజం: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు 40 ఏళ్ల రాజకీయ సుదీర్ఘ ప్రయాణంలో కడప జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విభజన అనంతరం రాజంపేట నియోజకవర్గానికి 800 కోట్లను నిధులు మంజూరు చేసి అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రధానంగా బడుగు బలహీన వర్గాలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని అధినేత ఆదేశిస్తే 2024 ఎన్ని కల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రముఖ విద్యావేత్త, టిడిపి నియోజకవర్గ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు తన మనోభావాలను వెల్లడించారు. అధినేత చంద్రబాబు నాయుడు ఆలోచనలు.. ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షే మం రెండు కళ్ళుగా పనిచేస్తానని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలన ఎజెండాగా ప్రజల వద్ద కు వెళ్తామని ప్రకటించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళ్తానన్నారు.

అవినీతిని ఎండగడుతూ.. ప్రజల్లో చైతన్యం నింపుతూ: ఒక్క అవకాశం అంటూ అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం గత నాలుగేళ్ల పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనంగా పరిస్థితి నెలకొంది.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ ప్రజల నడ్డి విరుస్తోంది. ఇటువంటి తరుణంలో ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తుంది. బాదుడే.. బాదుడు, రాష్ట్రానికి ఇదేం కర్మ వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రజల్లో చైతన్యాన్ని నింపుతోంది. మరోవైపు నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర ద్వారా యువతలో చైతన్యాన్ని తీసుకొచ్చే విధంగా పాదయాత్రను చేపడుతున్నారు.

సాగునీటి ప్రాజెక్టులపై యుద్ధభేరికి అనూహ్య స్పందన: అధికారంలో ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దోచుకోవడం జరిగిందని, సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం పై యుద్ధభేరి పేరుతో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు చేపట్టిన యాత్ర వైసిపి నేతల గుండెల్లో భయం పుట్టిస్తోందన్నారు. రాయలసీమ ప్రజలు అడగడుగునా చంద్రబాబుకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రతిపక్ష నేతకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్చుకోలేకనే అధికార పార్టీ వైసీపీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. అధికార పార్టీ చేస్తున్న దౌర్జన్యాలను రాష్ట్ర ప్రజలందరూ ప్రత్యక్షంగా సామాజిక మాధ్యమాల్లో చూస్తున్నారన్నారు.రానున్న ఎన్నికల్లో అరాచక పాలనకు ప్రజలే చమర గీతం పాడుతారన్నారు.

ప్రజల్లో మార్పు మొదలైంది.. టిడిపి అధికారంలోకి రావడం తథ్యం: నాలుగేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు విసుకు చెందారని, ప్రజల్లో మార్పు మొదలైంది అన్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో చంద్రబాబు పర్యటన దిగ్విజయంగా విజయవంతమైందన్నారు. అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చారన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో అంగళ్ళు, పుంగనూరు నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకునేందుకు వైసిపి నేతలు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఇటువంటి తరుణంలో రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

చిన్నారి అయేషాకు మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పట్టణములోని రాజుల కాలనికి చెందిన మెకానిక్ షాహిన్ షా కుమార్తె అయేషాకు రెండు కిడ్నీలు దెబ్బతిని డైలసిస్ అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. స్థానిక నాయుకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి ఆదివారం ఉదయం చిన్నారి ఆయేషాను పరామర్శించి, ఆయేషా హాస్పటల్ ఖర్చులకు ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారి ఆయేషా హాస్పటల్ ఖర్చులకు భవిష్యత్ లో కూడా తనవంతు సహాయసహకారాలు అందిస్తాను అని అన్నారు,చిన్నారి ఆయేషాకి పది సంత్సరాల వయుసులోనే రెండు కిడ్నీలు దెబ్బతిన్నడం చాలా చింతించవలసిన విషయం అని దేవుని ఆశీస్సులతో చిన్నారి ఆయేషా త్వరగా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా కోలుకోవాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి ఆకాంక్షించారు.